Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

శ్రీశ్రీ రచనావ్యక్తిత్వం

డా.నందవరం మృదుల

సహాయాచార్యులు-విభాగాధిపతి

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల -బేగంపేట

"నా సాహిత్యయాత్రలో మహాకవి శ్రీశ్రీతో నడిచిన ఘట్టాలను మరచిపోలేను. అనితర సాధ్యమైన కవితా రచనతో చిరస్థాయిగా నిలిచిపోయిన శ్రీశ్రీ వ్యక్తిత్వం ఒక విధంగా విలక్షణమైనది. ఆయనలో ఒక పసి పిల్లాడు - నిరంతర పాఠకుడు - ఒక విదూషకుడు, అక్షర ప్రహేళికలతో క్రీడించిన వ్యక్తిని చూసాను" అన్న నిఖిలేశ్వర్, (సాహిత్య సంగమం. 2023.పుట:106). మాటల్లో మనిషిగా శ్రీశ్రీ ఎంత సాదాసీదాగా ఉంటాడో, కవిగా అంత ఎత్తున ఉంటాడని తెలుస్తుంది. ప్రత్యక్షంగా శ్రీశ్రీతో గడిపిన వారి అనుభవాలు వ్యక్తి చిత్రణ చేస్తూనే ఈ సమయంలో మనకు ఎంతో ప్రేరణనిస్తాయి.

శ్రీశ్రీ దిగంబర కవులకు ఉత్తరం రాస్తూ - "మై డియర్ దిగంబర కవులారా! మొత్తం మీద మీ అందరికీ కలిపి ఈ ఉత్తరం రాస్తున్నాను. అందుకోండి నా ఆశీర్వాదాలు ఫర్ వాట్ దే ఆర్ వర్త్....మీరు ప్రత్యేక వ్యక్తిత్వాలను సంతరించుకుని, ఒకే ఒక సమిష్టి వ్యక్తిత్వాన్ని సాధించారు. అది ఈనాడు మీరు, ఈ వరకే సాధించిన విజయం. మీ దిక్కుమాలిన ఘోషతో దిక్కుల్ని దద్దరిల్ల చేస్తున్నారు...." (సాహిత్య సంగమం 2023 పుట: 107) అని శ్రీశ్రీ తనదైన శైలిలోనూ, దిగంబర కవుల శైలిలోనూ లేఖ రాయడం ఆయనలోని సూటిదనానికి చిహ్నం. ఎవరితోనైనా ఇమిడి పోయేంత సరళమూ, ప్రత్యేకమూ అయిన వ్యక్తిత్వం వారిది.

శ్రీశ్రీ కవితా జీవితంలో పఠనానికి ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చేవాడని విమర్శకుల అభిప్రాయాల్లో తెలుస్తూ ఉంటుంది. "శ్రీశ్రీ కవితాయానంలో విడదీయరాని అంశం ఆయన నిరంతర పఠనం.ఈ తరం కవులు ప్రత్యేకించి ఆ మహాకవి నుంచి నేర్చుకోవలసిన సుగుణం - అదే విస్తృత అధ్యయనం! ఒకసారి గుంటూరులో సభ ముగించుకొని మేమంతా డా. ప్రసాద్ కారులో విజయవాడకు తిరిగి వస్తున్నాము. ఆయన దారి పొడవునా, ఇంగ్లీషు నాటకకర్త క్రిస్టఫర్ మార్లో పద్య నాటకాలు చదువుతూ మాకు వినిపిస్తూ ఆయా ఇంగ్లీషు ఫ్రెంచి కవుల గురించి వివరించారు. విచిత్రమేమిటంటే విరసం కార్యవర్గ సమావేశాల్లో కూడా అధ్యక్షుడి స్థానంలో కూచుని చర్చలు జరుగుతుంటే తానేదో చదువుతూ ఉండి పోయేవారు.తన జీవిత కాలంలో అనేక దశలను దాటిన మహాకవి. కవిత్వంలో అనేక ప్రయోగాలు చేస్తూ 'సర్రియలిజం' (అధివాస్తవికత) తో పయనించి అంతర్గతంగా ఒక విదూషకుడి లక్షణాన్ని పోషించారు." (సాహిత్య సంగమం.2023.పుట:108). అని ఆయనతో అత్యంత సన్నిహిత సంబంధం ఉన్నవారి మాటలు. ఆయన కవిగా ఒక గంభీరమైన వాక్ప్రవాహంలో కాకుండా మామూలు మనిషిగా ఉంటూ, మామూలు పదాలతోనే మరచిపోలేని వాస్తవాల్ని కవిత్వంగా అందించారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

ఒకానొక సందర్భంలో అజంతా శ్రీశ్రీ కవిత్వాన్ని ప్రస్తావిస్తూ "ఆధునిక తెలుగు కవితా క్షేత్రంలో శ్రీశ్రీ ఆవిర్భావానికి ముందు అంతా శూన్యం... కవిత్వం కూడా వాడుకభాషలోనే రాయాలని సంకల్పించుకున్న నాడే శ్రీశ్రీగారు తెలుగు కవిత్వానికి దాస్యవిమోచనం కలిగించారని, యిదే ముమ్మాటికి నిజం."అని అజంతా అంటారు. "శ్రీశ్రీ ఆవిర్భావానికి ముందు అంతా శూన్యమనే ఈ ప్రకటన "మహాప్రస్థానం" వెలువడిన నలభై ఏళ్ళ తరువాత ఉద్ఘోషించబడిన మహా సత్యమని, దీని తరువాత మరో నలభై ఏళ్ళ తదుపరిగాని, "మహా ప్రస్థానం" లాంటి మరో కావ్యం రాదని భాషా శాస్త్రవేత్తలు డా. చేకూరి రామారావుగారు వెంటనే అజంతా గారికి ఒక సర్టిఫికేట్ ప్రదానం చేసి వారి ప్రకటనను కూడా జోడించారు. ఈ విధంగా కవితా భాషా ప్రేమికుల మనసుదోచుకున్న మహాకవి శ్రీశ్రీ (కవిత్వశోధన.2013.పుట:112)

శ్రీశ్రీ మాత్రా ఛందస్సుల వైపుకు రావటానికి కారణాన్ని అబ్బూరి వరదరాజేశ్వరరావు గారు చెబుతూ " బాబాయిని (శ్రీశ్రీని) మా నాన్నగారు (అబ్బూరి రామకృష్ణారావు) మాత్రా ఛందస్సుల్లో రాయటం ప్రారంభించమన్నారట. వీలైతే మనకు సంప్రదాయ సిద్ధంగా అనుశ్రుతంగా వస్తున్నస్త్రీల పాటలు, జానపదాలలో వాడే భాషను ఆలంబనగా తీసుకుంటే ఎలా ఉంటుందో చూడమన్నారట. కనీసం శిష్ట వ్యావహారికమనా వాడమన్నారట అని నాతో చెప్పి ఇహ ముందు ఆ ప్రయత్నం చేయాలన్నాడు బాబాయి" (వరదరాజేశ్వరరావు అబ్బూరి, వరద కాలం 1990, పుట. 157) ఈ మాటల వలన శ్రీశ్రీ ప్రయోగవాదం వెనుక ఎవరున్నారో మనకు బోధపడుతుంది.

మరో సందర్భంలో అబ్బూరి వరద రాజేశ్వరరావు శ్రీశ్రీ గురించి చెబుతూ "ఆ రోజుల్లో రాజకీయాల ఊబిలోనించి ఎలా బయట పడాలో శ్రీశ్రీ కి తెలియదు.అని బాధపడేవాడు.మేమంతా ఆప్యాయంగా కలిసి తిరిగే విశాఖ,మదరాసు,తెనాలి,హైదరాబాదు నుంచి తిరిగే రోజుల్లో అతనెన్నో కలలు గనేవాడు. కవిత్వం గురించి కవిత్వం కోసం ప్రత్యేకంగా "ధ్వని" అనే పత్రిక నిర్వహించాలని విశ్వప్రయత్నం చేశాడు. యుద్ధపు రోజులు. తగినంత ధన సహాయం లభించిందికాదు. ఆ పత్రిక ముఖ పత్రం మీద చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారి చేతుల మీదుగా ఛాయాచిత్రం ముద్రించాలని సంకల్పించాడు "అది కలగానే మిగిలిపోయింది అని కవిత్వం పై శ్రీశ్రీ కి ఉన్న మక్కువను ప్రస్తావిస్తారు (కవన కుతూహలం. పుట. 1)

ఒకసారి శ్రీశ్రీ కి వేంకటశాస్త్రి గారంటే అపారమైన గౌరవ భక్తులు. శ్రీశ్రీ కొంచెం తడబడుతూ వేంకటశాస్త్రి గారితో “కవిత్వం మీద తమ అభిప్రాయమేమిటన్నాడు.” “కవిత్వం అంటే ఏది కాదో చెప్పటం సులభం కానీ, ఏది కవిత్వమో చెప్పటం కష్టం ..... మన కవిత్వానికి లక్షణం కంఠవశం కాగల రచన. మననం చేసుకోడానికి అనువైన పద సంచయం చెయ్యాలి. కర్ణపేయంగా ఉండాలి. రసనాగ్ర నర్తకి. అంత వరకూ నేను సాధించాను” (కవన కుతూహలం. పుట. 2) అని తన ప్రశ్నకు తానే సమాధానం చెప్పుకున్నాడు శ్రీశ్రీ. పెనునిద్దుర వదిలించేది కవిత్వం అని తన కవితా! ఓ కవితా! లో మరింత విశదంగా చెబుతాడు శ్రీశ్రీ.

1993లో రంజని శ్రీశ్రీ పై ప్రత్యేక సంచికను వెలువరిస్తూవిలువైన సంపాదకీయం రాసింది. “తెలుగు సాహిత్యానిలో ఆధునిక ధోరణికి ఆద్యుడు గురజాడ. ప్రపంచసాహిత్య పవనాల్ని తెలుగు సాహిత్యంలోకి కొని వచ్చాడు. అయితే పారిశ్రామిక యుగం దానితో పాటు సామ్యవాద భావాల్నికూడా వెలువరిస్తుంది. ఈ భావాల ప్రతినిధిగా శ్రీశ్రీ తెలుగు సాహిత్యలోకాన్ని తన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

రచనలతో అతలాకుతలం చేశాడు..... ప్రభవనుంచి మహాప్రస్థానం ద్వారా మరో ప్రస్థానం వరకూ తన సాహిత్య జీవితంలో ఎన్నో దశల్ని గడిచాడు. ఎప్పటికప్పుడు తెలుగు సాహిత్యాన్ని కొత్తదారులు పట్టిస్తూ భావ విప్లవానికి బాటలు వేశాడు. శ్రీశ్రీ ప్రధానంగా కవితారంగంలో కృషి చేసినా, కథలు, నాటికలు, వ్యాసాలు
మొదలైన ఇతర ప్రక్రియల్లో కూడా గణనీయమైన కృషిచేశాడు." (పుట 3). శ్రీశ్రీ గారికి జరిగిన అభినందన సభలో ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాతిరియుంబవల్ మరపురాని హాయల్ " అని చెప్పి ఏదైతే జ్ఞాపకముంటుందో అది కవిత్వం.... కవిత్వానికి అవధులులేవు, ఎల్లలు లేవు. ప్రపంచమంతా కవిత్వమే..... మరచిపోయేది చెత్తా, జ్ఞాపకముండేది కవిత్వమూ " (పుట 80) అని కవిత్వనిర్వచనం చేసారు.

రాచకొండ విశ్వనాథశాస్త్రి ఒక్క సంస్మరణ వ్యాసంలో " ఒక భారతదేశానికే కాదు, మొత్తం ప్రపంచ సాహిత్యానికి ఎనలేని సేవ చేశారు శ్రీశ్రీ. విశ్వసాహిత్యంలో మన తెలుగు భాష శ్రీశ్రీ గారి వల్లే నిలిచి ఉంటుందని నేను భావిస్తున్నాను. అంతేకాదు రాజకీయపరంగా లెనిన్ మహాశయుడు, మావో మహాశయుడు మార్క్సిజానికి ఏ విధంగా సేవ చేశారో సాహిత్యపరంగా శ్రీశ్రీ అంత సేవచేశాడు. మార్క్సిజం అనే అపరంజి బంగారానికి తెలుగుకవిత్వశోభ తొడిగి యువకుల మధ్య నిలబెట్టి దాన్ని ఘుమఘుమలాడించిన వాడు మురిసిపోయేలా ఆదరించినవాడు మహాకవి శ్రీశ్రీ. ఆయన శక్తి సామర్థ్యాలు అలాంటివి. కార్ల్ మార్క్స్ రాసిన దాస్ కాపిటల్ ప్రభావం ఎంతోమంది యువకుల మీదా, కొన్నివేల జనం మీదా పడటానికి శ్రీశ్రీ మహాప్రస్థానం కారణం."(రంజని పుట 7) అని శ్రీశ్రీ విశ్వరూపాన్ని రాచకొండ మన ముందు ఉంచుతారు.

"శ్రీశ్రీగారు ఏక సంధా గ్రాహి, ఒక్కసారి చదివితే ఎన్ని ఏళ్ళదాకా అయినా అలాగే ఉండి పోతుంది. ఇవాళ చదివింది పది ఏళ్ళ తర్వాత అడిగితే ఇప్పుడు కంఠస్తం చేసినట్లు అప్పజెప్ప గలరాయన. అంతేకాదు, ఏదైనా సరే రెడీగా చెప్పుకుంటారు ఆయన. ఆయన్ని ఒకసారి నేనడిగాను " రాబర్ట్ బర్న్స్ మిమ్మల్ని ఇన్ఫ్లుయన్స్ చేశాడు కదా " అని అడిగితే "అవును " అన్నారాయన. రాబర్ట్ బర్న్స్

For a that and a that అనే గేయం రాశాడు.

That man to man, the world o'er,
shall brothers be for a that!
అని గేయం ముగుస్తుంది.

సాధుసత్వపు సోదరత్వపు
స్వాదు తత్వం జయిస్తుందా?
అని, 'నిజంగానే నిఖిల లోకం' గేయంలో మీరన్నారు. అలా మీరన్నప్పుడు రాబర్ట్ బర్న్స్ ప్రభావం మీదుంది గదా " అన్నాను. వెంటనే అవుననన్నారాయన. మామూలుగా రచయితలు, కవులు తమమీద ఫలానావాళ్ళ ప్రభావం వుందా అంటే ఎవరతను?

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

ఎవరది? పేరుకూడా చెప్పండి ' అని దాటేస్తారు. కాని శ్రీశ్రీ గారలా కాకుండా వెంటనే ఒప్పుకుంటారు." (పుట 58) ఈ వాక్యాలు వారిలోని నిజాయితీని, దాపరికం లేని తనాన్ని స్వచ్ఛతను తెలియజేస్తున్నాయి.

దివాకర్ల వేంకటావధాని గారు శ్రీశ్రీ కవిత్వాన్ని విశ్లేషిస్తూ " శ్రీశ్రీ గారు ప్రాచీనాంధ్ర కావ్యములన్నియు చదివిన విద్వాంసులు. వారిలో భావ వ్యక్తీకరణ లోపము ఉండదు. ఆ వ్యక్తీకరణ సౌలభ్యమును, పదప్రయోగ నైపుణ్యమును అలవరచు కొనుటకైన ఆధునిక కవులు వారి గ్రంథములు తప్పక పఠింపవలయునని నేను అనుకొనుచున్నాను. ఆధునిక యుగమున నొక పద్ధతికి చెందిన కవిత్వమునకు శ్రీశ్రీ గారు యుగకర్తలు. వారిననేకులనుకరించిరి. ఇప్పటికిని అనుకరించుచున్నారు. కానీ వారిలో శ్రీశ్రీ గారికున్న ప్రతిభావ్యుత్పత్తులు శ్రీశ్రీగారి కవిత్వమునందలి భావములలో ఆధునికత ఉన్నది. భావవైశిష్ట్యమున్నది. వ్యక్తీకరణ సౌష్ఠవమున్నది. వారిభావములతో ఏకీభవించని వారు సైతము దానిని చదివి "ఆహా" అనకుండనుండరు . ఆయన ప్రతిభావ్యుత్పత్తులకును, అభ్యాసమునకును నిధానము. ఆంగ్ల వాఙ్మయమునంతను ఆపోశనము పట్టిన అగస్త్యుడు. అందుచే ప్రాచ్యపాశ్చాత్య సంప్రదాయములు రెండును వారి కవితావాహిని యందు రెండు పాయలుగా ప్రవహించుచుండును. శ్రీ కుందూర్తి ఆంజనేయులు గారు అన్నట్లు "ఎప్పుడో ఒక కవిభగీరథుడు పుడతాడు, నూత్నకవితాగంగ తెస్తాడు. అట్లు నూత్న కవితా గంగను ఆంధ్రదేశమున ప్రసరింపచేసిన అపర భగీరథుడు శ్రీశ్రీ . అందు మున్కలిడని ఆధునిక యువకవి లేడు".(నూత్నకవితా భగీరథుడు శ్రీశ్రీ పుటలు 13,14) ఈ వాక్యాలు శ్రీశ్రీ శైలి పూర్వాపరాలను పట్టి చూపుతాయి. శ్రీశ్రీ తరువాతి కవులపై చూపిన ప్రభావం ఎక్కువ కాబట్టి యుగకవి కాగలిగాడు.

డా.నాయని కృష్ణకుమారి గారు, “అందరూ ఆయన పనివాడి తనాన్ని చెప్పేవారే గాని ఆయన మాటల్లో,చేతల్లో వాటివల్ల స్పష్టమయ్యే ఆయన ఆంతర్యం లో వెల్లివిరిసే పసివాడి తనాన్ని గురించి చెప్పరు. తెలుగు జగమెరిగిన శ్రీశ్రీ వెనుక, స్పష్టమైన సరిహద్దులతో మరొక శ్రీశ్రీ కనిపిస్తుంటాడు నాకు. ఆ శ్రీశ్రీ భావుకుడు. అసలైన కవికి ఉండవలసిన నికారైన గుణం సెంటిమెంట్. నేనెరిగిన ఈ శ్రీశ్రీ సెంటిమెంటలిస్ట్. ఉద్వేగి - హాస్య ప్రియుడు. మనుష్యులు కావాలనుకునేవాడు. అన్నిటినీ మించి కర్ర పట్టుకుని గొర్రెల్లాంటి మనుషుల్ని మళ్ళిస్తాను”. అనుకునే అధికారిక ప్రవృత్తికి చాలా దూరంగా ఉండాలనుకునేవాడు. మీదు మిక్కిలి గొర్రెలో,ఎర్రలో వాళ్ళందరితో కలిసిపోయి తానూ ఒక్కణ్ణయి పోవాలనే తపన నిలువెల్లా కలవాడు. నిండుగా మానవత్వంతో ప్రవహించే నది లాంటి వాడేకానీ, వ్యర్థంగా తీరాన్ని మోదే ఉత్తుంగ తరంగ తాడిత సాగర ప్రాయుడు కాడు." (పుట 15) అని శ్రీశ్రీ లోని ఆర్ద్రత కోణాన్ని స్పృశిస్తారు. నిజానికి ఏ కవికూడా ఆర్ద్రత లేనిదే ప్రజామోదం పొందిన ప్రజాకవి కాలేడు.

చలసాని ప్రసాదరావు శ్రీశ్రీని విశ్లేషిస్తూ " వ్యక్తి గా శ్రీశ్రీ ఎవరినీ నొప్పించలేని మనిషి. అందరితో అన్నివిధాలా సర్దుకుపోగలవాడు. మనం జీవిస్తున్న ఈ సమాజం వైరుధ్యాల పుట్ట.....ఎంత దృఢ చిత్తంతో ఉన్నవారి మీదనైనా ఏదో ఒక సమయంలో ఈ వైరుధ్యాల ప్రభావం ఏదో ఒక రూపంలో స్థాయిలో పడుతూనే ఉంటుంది.....కమ్యూనిస్టు పార్టీలో తొలి చీలిక వచ్చినప్పుడూ ఆ తర్వాత మరిన్ని చీలికలు వచ్చినపుడూ కూడా ఎన్ని మొగమాటాలు, తటపటాయింపులకు గురయినా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

చివరికి అతివాద పక్షానికే తాను నమ్మినవారివెంటే పయనించాడని కూడా గుర్తించాలి." కనుక శ్రీశ్రీ ఏ గ్రూపు వాడని కాక స్థిరంగా ఎవరి మనిషిగా నిలబడుతూ వచ్చాడని ఆలోచించడం మంచిది. అలా ఆలోచించేటపుడు.

"మంచాలను కొలుస్తారు
మల్లమ్మను తలుస్తారు
ఝాన్సీ లక్ష్మీ బాయికి బాష్ప ధార విడుస్తారు.
సరోజినీదేవి పటం కట్టి పొగుడుతారు
పంచాద్రి నిర్మలంటే
భయం పుట్టి వణుకుతారు"

అని శ్రీశ్రీ ఎవరిని ఉద్దేశించి రాశాడో వారిలో తాము లేమని తేల్చుకోవడం కూడా అవసరం ఈ వాక్యాల్లో శ్రీశ్రీ ఎవరి మనిషో మనకు బోధపడుతుంది.

ఇరివెంటి కృష్ణమూర్తి "శ్రీశ్రీ మహాకవి, కనుకనే ఆయన బాటలో ఆయన పయనించినాడు. 'అనితర సాధ్యం నా మార్గం' అన్నాడాయన. అంటే ఆయన్ని ఎవడూ అనుకరించలేడు. మహాకవిని అనుకరించి ఎవడూ మహాకవి కాలేడని ధ్వని. అందరూ నడిచిన బాటలో నడిచినట్లు నడిచేది సామాన్యుడు. శ్రీశ్రీ సృష్టించిన కొత్త కవిత వెనుక, కొత్తబాట వెనుక ఇంత వ్యవహారం ఉన్నది. ఇదే వ్యుత్పత్తి. ఆయన బాగా చదువుకున్నాడు. పాత అంతా రోత అని చదవకుండా తోసెయ్యలేడు. 'మంచిగతమున కొంచెమేనోయ్' అన్నాడు గురజాడ. ఆ గతంలో కొంచెంగానే వున్న మంచిని గ్రహించ గలగడం వ్యుత్పత్తి అనిపించుకుంటుంది. వ్యుత్పన్నుడూ ప్రతిభావంతుడూ అయిన మనిషికే శబ్దం పరిమితి, అర్థం విస్తృతి తెలుస్తుంది. అప్పుడు ఆ రెంటిపై అధికారం నెరపే అర్హత లభిస్తుంది. అలాంటి అధికారం ఉన్నవాడే కొత్త ప్రయోగం చెయ్యడానికి ఉద్యమించి కృతకృత్యుడౌతాడు.

మనకు వచ్చే ఆలోచనలన్నీ మాటలుగా మారవు, మాటలన్నీ కవితలుగా మారవు. ప్రతిభావంతుని మాటలో ఆ శక్తి ఉంటుంది" (పుట 27, 28) అని ఆయనలోని కవితాధారకు ఏది మూలమో, ఎలా క్రమపరిణామం చెందిందో వివరించారు. మహాప్రస్థానానికి చలం రాసిన యోగ్యతా పత్రం లోని 'కవిత్వంలోనూ జీవితంలోనూ Economy of Words and Thoughts లేకపోవడం దేశభక్తి కన్న హీనమైన పాపం' అన్న వాక్యాలకు ఇరివెంటి కృష్ణమూర్తిగారి మాటలు వ్యాఖ్యానాలుగా మనం భావించవచ్చు.

"శ్రీశ్రీ ఐదు దశాబ్దాలుగా సాహిత్యసృష్టి చేసినాడు. పద్యాలూ, గేయాలూ, వ్యాసాలూ, నాటకాలూ, కథలూ, నవలలూ ఎన్నో వ్రాసినాడు. ఎన్నో సాహిత్యోపన్యాసాలు చేసినాడు. శ్రీశ్రీ సాహిత్యం ఆయనలోని ప్రతిభావ్యుత్పత్యభ్యాసాలను భంగ్యంతరంగా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

సూచిస్తున్నది. ఇంత వ్రాసినా ఆయన దృష్టి ఏదీ, సన్మానాల భారంతో, సత్కారాల ఆడంబరంలో ఆయన ఆగిపోలేదు." (పుట. 28) అంటారు ఇరివెంటికృష్ణమూర్తి

స్వర్గీయ జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి గారు శ్రీశ్రీ మహేశ్వరుని అవతారమా? మార్క్స్ మారురూపమా? అన్నది మనకనవసరం. మనకి కావలసిందల్లా అతని కవిత్వం, కవిత్వ తత్వం.
పదాల్ని పాశుపతాలుగా ప్రయోగించిన సవ్యసాచి. నవ్యసాహిత్యంలో 'మహాప్రస్థానాన్ని' వెలయింప చేశారు. విదేశీ సాహిత్యాన్ని ఆకళింపు చేసుకొని ఖడ్గసృష్టి చేశారు. అంతటితో ఆగకుండా సిరిసిరి మువ్వల రవళి కూడా వినిపించారు. ఆయన్ని మొట్టమొదటి, చివరివాడైన నవీన కవిఅనే చెప్పవచ్చు." (పుట 30)

శ్మశానాల వంటి నిఘంటువులదాటి, వ్యాకరణాల సంకెళ్ళు విడిచి, ఛందస్సుల సర్వ పరిష్వంగం వదలి - ఆకాశపుదారుల వెంట హడావిడిగా సాగిపోయిన, కవితా జగన్నాథ రథచక్రాలను భూమార్గం పట్టించి, భూకంపం పుట్టించి, పొలాలనన్నీ హలాలదున్నీ, ఇలాతలంలో హేమం పిండగ, జగానికంతా సౌఖ్యం నిండాలని అకాంక్షిస్తూ చీనాలో రిక్షావాలా చెక్ దేశపు గని పనిమషి, ఐర్లాండున ఓడకళాసీ అంటూ అణగారిన ఆర్తులందరిని పలకరిస్తూ నా ముద్దుల వేదాంతీ అంతా మాయంటావు మిథ్యంటావు అని ప్రశ్నిస్తూ కవిత్వంలో వాస్తవికతకు దారులు వేసారు శ్రీశ్రీ.

"భాషలోను, రచనా వస్తువులోనే మార్పు చేసి వూరుకోలేదు. భావ ప్రకటనలో కూడా మార్పుల్నీ ప్రత్యేకతల్నీ చూపి చదువరుల హృదయాల్లో హత్తుకుపోయే శైలిని అనుసరించారు, అనుసరించ
మని చెప్పారు కూడా. పునరుక్తిని దోషంగా అలనాడు భావిస్తే, కాదు పొమ్మని చెప్పి ఆ పునరుక్తి మీదే అనురక్తి పుట్టించేటట్టు మరో ప్రపంచం - మరో ప్రపంచం - మరో ప్రపంచం పిలిచింది. పదండి ముందుకు, పడండి త్రోసుకు! పదండి పోదాం పైపైకి" అంటూ దానిలోని సొగసుల్నీ, వ్యక్తీకరణ గాంభీర్యాన్నీ చూపారు. కనక దుర్గ చండ సింహం జూలు దులిపించిన వ్యక్తీ,ఇంద్రదేవుని మదపుటేనుగు చేత సవాల్ చేయించిన వ్యక్తీ,రముని మహిషపు లోహ ఘంటల్ని ఖణేల్ మనిపించిన వ్యక్తీ ఈయనే.ఆవేశం పుట్టిక వీరు(శ్రీశ్రీ)పుట్టారో,ఈయన పుట్టిన తరువాత ఆవేశం పుట్టిందో,లేక ఆవేశమూ వీరు కలిసి కవలలుగా పుట్టారో తెలీదు కాని వీరి ప్రతి కవితలోనూ,ప్రతి పదంలోనూ ఆవేశమూ,ఉద్రేకమూ కొట్టొచ్చినట్టు కనిపిస్తాయి "(రంజని.పుట:33)అని కొల్లూరు హనుమంతరావు విశ్లేషిస్తారు.అందుకే శ్రీశ్రీ 'నేను సైతం భువన భవనపు బావుటానై పైకి లేస్తాను ' అంటూ జనం గుండెల్లో జయభేరి మ్రోగించారు.

డా|| కె.కె. రంగనాథాచార్యులు (శ్రీశ్రీ - ఒక విశ్లేషణ) అనే వ్యాసంలో "ఎం.ఏ. సమాధాన పత్రంలో నన్నయ, భట్టుమూర్తి మొదలైన కవులకు సంబంధించి సమాధానాలలో ఒక 'కొటేషన్' కూడా ఇవ్వని విద్యార్థులు శ్రీశ్రీకి సంబంధించిన సమాధానాలను ఆయన కవితా పంక్తులతో నింపడం చూస్తే తెలుస్తుంది ఆధునిక కాలంలో శ్రీశ్రీకి గల ప్రాసంగికత (రిలవెన్స్). "గతకాలము మేలు వచ్చు కాలము కంటెన్" అని నమ్మిన విశ్వనాథ సత్యనారాయణ 'మంచి గతమున కొంచెమేనోయ్' అని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

నమ్మిన శ్రీశ్రీని "కవితా! ఓ కవితా! అనే కవితాఖండికను విని కొగలించుకోవడం-(రంజని.పుట:48) శ్రీశ్రీ కలానికున్న బలం తెలుపుతుంది".

'ఓంనమశ్శివాయ' తో కాకుండా 'శ్రీశ్రీ' అనే రెండక్షరాలతో తన పిల్లవాడికి అక్షరాభ్యాసం చేయిస్తానని ఒక అభిమాని కవిత రాయగల స్థానం శ్రీశ్రీకి వుంది. షష్టిపూర్తి సందర్భంగా విశాఖలో ప్రజల మధ్య శ్రీశ్రీకి జరిగిన సన్మానం ఆధునిక కాలంలో ఏ కవికీ లభించని గౌరవం. శ్రీశ్రీ స్వంత గొంతుకతో క్యాసెట్లు వచ్చాయి. స్వంత దస్తూరీలో ప్రచురణలు వచ్చాయి. కె.వి.రమణారెడ్డిలాంటి విమర్శకులు "పాడుతా శ్రీశ్రీ గురించి గుండెలో వందనవిపంచి" అని శ్రీశ్రీ గురించి. (పుట 48)

"శ్రీశ్రీ గురించి వచ్చిన విమర్శలుకానీ, వచ్చిన అభిప్రాయాలు కానీ ఇంచుమించు అభినందన ధోరణిలో జరిగిన గుణసంకీర్తనలే" అంటాడు సంపత్ ఒకచోట. దాన్ని అభినందన ధోరణి అనటం కన్న కవితాధోరణి, కల్పనాత్మక ధోరణి అనటం మంచిదేమో. అయితే ఈ పాపం శ్రీశ్రీ అభిమానులది గానీ,
విమర్శకులదిగానీ కాదు. శ్రీశ్రీయే దానికి బాధ్యుడు (పుట 48) అని చెప్పటం ఆయన శైలిలోని మాధుర్యాన్ని, తియ్యదనాన్ని తెలియ చేస్తుంది.

"శ్రీశ్రీ ప్రభావం సిద్ధాంతాలకు, సమాజానికి,రాజకీయాలకు కార్యాచరణకు సంబంధించింది కూడా.జీవితంలో ఎన్ని డీవియేషన్స్ ఉన్నా, వ్యవస్థలో భాగంగా అవసరాల కోసం సంక్రమించిన సామాజిక, రాజకీయ సైద్ధాంతిక నిబద్ధత విషయంలో శ్రీ శ్రీ తన డెబ్భై మూడేళ్ల జీవితంలో ఒకే లక్ష్యం వైపు పురోగమించాడు. ఎప్పటికప్పుడు యువతరంలో పెల్లుబికే చైతన్యంతో మమేకం అయి తానూ వికాసం చెందాడు..... శ్రీశ్రీ యుగం అంటే ఏమిటో కాదు, అది సమాజ వాదయుగమే.ఆరుద్ర మాటల్లో చెప్పాలంటే సాహిత్యానికి సామ్యవాదానికి పెళ్లి చేసిన పురోహితుడు శ్రీశ్రీ"(కె.వి.ఆర్. రంజని.పుట:49) - ఈ మాటలన్నీ అప్పటి తరం శ్రీశ్రీ ని ఎంతగా అభిమానించిందో, తమవాడనుకున్నదో తెలుపుతున్నాయి.

"నేనెప్పుడైనా నా కలంతో యుద్ధం చేయగలను" అని పుడమి తల్లికి పురుటినొప్పుల్ని గుర్తించి తన కలాన్ని కొత్త సృష్టికి, మరో ప్రపంచ జననానికి కత్తిగా శస్త్రచికిత్సకు సాధనంగా చేకూర్చాడు. భాషలోనూ భావంలోనూ మార్పు తెచ్చి సాహిత్య విప్లవాన్ని సాధించాడు. "మహాప్రస్థానంలో తాను చేసిందంతా సామాజిక రుగ్మతను నిదానించటం మాత్రమే. 'ఇదీ మన ప్రపంచం - ఇలా ఉన్నారు ఇచట ప్రజలు' అన్నానన్నాను. ఇది సరైన రోగ నిదానమే కానీ ఇంతటితో ఆగిపోకూడదు. జబ్బుకు తగ్గ మందులు వెదకాలి. పైపై పూతతో ఈ జబ్బులు కుదరవు. కావలసింది శస్త్రచికిత్స దాన్నే విప్లవం అంటున్నాను' అని నిబద్ధతనుంచి నిమగ్నతకు పయనించే భావ విప్లవాన్ని సాహిత్యం ద్వారా శ్రీశ్రీ సాధించాడు. సాహిత్యంలో శ్రీశ్రీ సాధించిన భావ విప్లవప్రభావం ఈరోజు దాకా కొనసాగుతూనే ఉంది. (రంజని, పుట: 52)

నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అని - అంతర్జాతీయ దృక్పథాన్ని;

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

నైలునదీ నాగరికతలో సామాన్యుని జీవన మెట్టిది? తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవ్వరు అని ప్రశ్నించి చారిత్రక దృక్పథాన్ని కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం, జాలరి పగ్గం- అని శ్రామిక దృక్పథాన్నిదీనులు,హీనులు, గూడులేని పక్షులు, భిక్షులు, హీనులు,అనాథులు,అభాగ్యులను కవితా వస్తువులను చేసి వాస్తవిక దృక్పథాన్ని కవితా విప్లవంగా శ్రీశ్రీ సాధించాడు

అందుకే ఆశారాజు 'శ్రీశ్రీ నీ అక్షరాలు 'అనే కవితలో
శ్రీ శ్రీ నీ అక్షరాలు
మాకు దొరికిన ఆయుధాలు
శ్రామికులకు ఊపిరి పోసి
శ్వేద బిందువులను అమృతం చేసి
శ్రమకు విలువను చూపి
కి అర్థం చెప్పాయి
యువకుల గుండెల్లో
తూర్పు కొండల్లో
సూర్యుడై మండిపోయి
ఉదయాలై నిలిచాయి
శ్రీశ్రీ నీ ఆశయాలు
ఎగిరే బావుటాలు
శ్రీ శ్రీ నీ అక్షరాలు
విప్లవ సంకేతాలు
అని ఆయన శైలిని, ఆలోచన ధోరణిని, వస్తువును, కవిత్వీకరించారు.

నిన్నటి నుంచి ఇవాళ లాగా నిరుటి కవుల నుంచి నేటి కవులు పుడతారు అని ఆశావహభావాన్ని ప్రకటించిన శ్రీశ్రీకి పైన పేర్కొన్న కవిత అంకితం "ఎంచేతనంటే భవిష్యత్తు మీదే ఎప్పుడూ నా నిఘా ఉంటుంది ఇవాళ కంటే రేపే ఎంతో బాగుంటుందంటాను నేను" అని భవిష్యత్తు పై నమ్మకాన్ని ప్రకటిస్తాడు శ్రీశ్రీ.

శ్రీశ్రీ కవిత్వంలోనే కాక వ్యాసాలలో కూడా తన విలక్షణమైన పద్ధతి, భిన్నమైన శైలిని ప్రదర్శిస్తాడు. విశ్లేషణాత్మకంగా ప్రకటిస్తాడు. కవిత్వం ద్వారా దేన్నైనా దృష్టి పథానికి తీసుకున్నాడు.

శ్రీశ్రీ వ్యాసాల్లో డైలెక్టికల్ మెథడ్ ఉంది. వివిధ విషయాలపై ఆయనకు ఉన్న సరైన అవగాహనకి కొలబద్ద. శ్రీశ్రీకి భాషా అవగాహన మీద, సమాజ అభివృద్ధి సూత్రాలు, తత్వశాస్త్రం, సాహిత్య పరిణామం మొదలైన విషయాల మీద సంపూర్ణమైన అవగాహన కనబడుతుంది. తన శ్రీశ్రీకి భాష మీద అధికారానికీ, సమాజ విశ్లేషణకీ మూలాలు ఈ అవగాహన ఆధారంతో వివిధ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

సమస్యలను పరిశీలించాడు, విశ్లేషించాడు. మంచి చెడులను బేరీజువేశాడు. ఈ విధమైన పర్స్పెక్టివ్ నుంచి ఏ సమస్యనైనా పరిశీలించడం వలననే ఆయన అభిప్రాయాలు అనేక సమస్యల మీద సరిగా ఉన్నాయి.
కొన్ని సందర్భాలలో తప్పుడు అభిప్రాయాన్ని కలిగి ఉన్నా, పునరాలోచించుకొని సరైన అభిప్రాయానికి రావటానికి కృషి చేశాడు. ఈ రకమైన ఆత్మ పరిశీలన, జిజ్ఞాస, ఆయన్ని నిలబెట్టింది. నిలిచి వచనానికి లక్షణాన్ని మిన్నగా ఉండేటట్లు చేశాడు" (పు - 84) అని నాగభూషణం అంటారు. వారి వ్యాసాలలోని
విశిష్టతను ప్రకటిస్తూ "శ్రీశ్రీ వ్యాసాల్లో ఒక వాస్తవాలు, రచనలు ముఖ్యాధారమైన అభిప్రాయానికి అనుగుణంగానే చేయ బడ్డాయి. 'Satire is not a satirist'.

'ఒకందుకు నాకే విచారం వేస్తుంది. తమిళులు తమ జాతీయ కవిగా సుబ్రహ్మణ్య భారతిని అంగీకరిస్తారు. మలయాళీలకు వల్లథోల్ ఉన్నాడు. వంగీయుల మహాకవి రవీంద్రనాథ్ టాగూరు. అలాగే ఇతర ప్రాంతాలకు ఇతర కవులు. కాని తెలుగులో మాత్రం తమ జాతీయకవి విషయమై తెలుగువారు ఏకాభిప్రాయానికి రాలేకపోతున్నారు. ఎవరిని గొప్పవాడంటే ఇంకెవరికి కోపం వస్తుందో అనో లేక ఎవరి గొప్ప వారినిది మనం ఎవరము నిర్ణయించడానికి అనో! మళ్ళా కవి పూజలో తెలుగు వారు మరే ఇతర ప్రాంతీయులకూ తీసిపోరు. బహుశా భారతదేశం అంతట్లోకి కవులను హెచ్చుగా
ఆరాధించేది తెలుగుదేశమే యేమోకూడా. అయినప్పటికీ రాజకీయాల్లో వలెనే సాహిత్యంలో కూడా మనకి బహునాయకత్వం తప్పలేదు' (పరిశోధన 1956. డిశంబరు - జనవరి సంచిక) అని తెలుగు కవినాయకత్వాన్ని వ్యంగ్యంగా శ్రీశ్రీ ప్రకటించారు.

శ్రీ శ్రీ తన కాలంలోని కవిత్వాన్ని విమర్శిస్తూ ప్రాసక్రీడల్లో చమత్కారంగా ఇలా రాస్తాడు.

కుర్చీలు విరిగిపోతే
కూర్చోవడం మాననట్లు గొప్ప రచనల్ కూర్చే శక్తి నశిస్తే
చేర్చదగు నొకింత చెత్త సిరిసిరిమువ్వా! అంటాడు

కమ్యూనిస్టులపై చురకలు వేస్తూ -
నిన్నటి కమ్యూనిస్టులు
నేటి మర్యాదస్తులు
ఉదారవాదులు, సంపన్న గృహస్తులు
వ్యాపారైక దృష్టులు
ఆత్మశోధనలు తపోభ్రష్టులు

ఈ నాలుగు లైన్లలో కమ్యూనిజం ఎలా ఒక్కొక్క మెట్టు దిగిందో బోధపడుతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

జయధీర్ తిరుమలరావు శ్రీశ్రీ విశ్వరూపాన్నిస్థూలంగా విశ్లేషిస్తూ "కవితాపరంగా మూడు తరాల వాతావరణంలో సంబంధం ఉన్న కవి తెలుగు సాహిత్య చరిత్రలో శ్రీశ్రీ తప్ప మరి ఎవరూ లేరు. ఉద్యమాల్ని ఆహ్వానించి వాటి అడుగుజాడల్లో తన ఉనికిని చాటుకున్నాడు"(రంజని.పుట:106) అంటారు.

"బాధ కవిత్వానికి పర్యాయ పదంగా అన్న శ్రీశ్రీ సమకాలీన సమాజంలోని సంక్లిష్ట వాతావరణానికి సంచలించి కథలు రాయకుండా ఉండలేకపోయాడు.ఆధునిక వ్యాపార సమాజంలో సామాన్యుడి మీదపడే ఒత్తిడిలూ సంక్లిష్ట సమస్యలూ వ్యక్తిగి తానూ ఆవాహనం చేసాడు.ఆ అనుభూతుల ఆసరాతోనే కథలు రాయపూనుకున్నాడు. కోనేటిరావు కథల ద్వారా చైతన్య స్రవంతి ధోరణిని తెలుగులో ప్రవేశపెట్టి రావిశాస్త్రి (అల్పజీవి), నవీన్ (అంపశయ్య) బుచ్చిబాబు (చివరకు మిగిలేది)మొదలైన తన తర్వాతి తరం రచయితల మీద తన ప్రభావాన్ని చూపాడని చెప్పవచ్చు.కవితా రంగంలో కూడా అనేకానేక ప్రయోగాలు చేసి,అధివాస్తవిక ధోరణుల్ని, కార్టూన్ కవితా ధోరణుల్ని,జానపదరీతుల్ని,వచనకవితనీ,మినీ కవితనీ ప్రవేశ పెడుతూ,ప్రయోగవాదం సరదాకి మాత్రమే చేసి ప్రగతివాదానికే పట్టం కట్టాడు - శ్రీశ్రీ అంటారు.

జేమ్స్ జాయిస్ అనగానే చైతన్య స్రవంతికి పెట్టిందిపేరు . "1) మనస్సు సందిగ్ధంలో ఉన్నప్పుడు సృష్టించిన పాత్రల ఒక అసాధారణ దృక్పథం నుంచి పరిశీలించటం. 2) అతను ఎంచుకున్న నిశ్శబ్ద స్వగత పద్ధతి (Silent Monologue) : ఈ నిశ్శబ్ద స్వగత పద్ధతి ద్వారా మనస్సులోని
అంతర్గత మానసిక సంఘర్షణల్ని వ్యక్తం చేయడానికే కాకుండా కథనంలో ఒక నూతన శిల్పాన్ని ప్రతిపాదించడానికికూడా పనికి వచ్చింది" (రంజని పుట 111) అన్న కె.కె.మీనన్ అభిప్రాయం శ్రీశ్రీ కథానికల శైలిని వ్యక్తపరుస్తుంది.

జ్ఞాపకాలన్నీ కాలక్రమంగా కాక సందర్భాన్ని బట్టి వెలికి రావటం వాటిని ప్రక్రియా ప్రయోగంలో పెట్టాలంటే భావానికి తగిన శబ్ద ప్రయోగం చేయాలి. భావం మీద శబ్దం మీద ఉన్న అధికారం శిల్పాన్ని పట్టుకున్నప్పుడే విజయవంతం అవుతుందని కోనేటి రావు కథలు తెలుపుతాయి. ఈ కథల్లోని కోనేటి రావు సాధారణ వ్యక్తి. బాధలూ భయాలూ అనుభూతులూ ఆదర్శాలూ అన్నీ సామాన్య మానవునికి సంభవించేవే. పాలక వర్గ సమాజం యొక్క అదుపు ఆజ్ఞల్లో ఉండేవాడు. శ్రీశ్రీ కి కవిత్వమైనా కథ అయినా ఎంచుకున్న వస్తువు సాధారణ మానవుడు.

శ్రీశ్రీ కవితాశైలి గురించి పాలకోడేటి సత్యనారాయణరావు రాస్తూ "అసలు పాట ఎలా పుడుతుందో కష్టంలో సుఖంలో ఉన్నవాడెవడూ గొంతెత్తి పాడడనేది అ అక్షరాల నిజం. ఎదుట జరిగిన సంఘటనను చూసి చలించిపోయి కరుడు గట్టిన హృదయంతో దారిదోపిడీలు చేసి బతికినవాడు 'మా నిషాద!' అంటూ శోకాన్ని శ్లోకంగా చెప్పటం ఎంతో అరుదు. ఇంకా ప్రకృతిలో పరవశించి పోవడం, ఏదో భావన ఎదలో చేరి గిలిగింతలు పెట్టడం, ఫలితంగా గొంతెత్తి రాగం తీయడం ఇదంతా చెప్పుకోవడానికి బాగానే ఉంటుంది.కానీ సమాజానికి మాత్రం బహుదూరంగా ఉంటుంది. ఇదంతా గుర్తించే శ్రీశ్రీ ఒకసారి నిర్మొహమాటంగా సినిమాలలో పాటలన్నీ పెద్ద ఫార్స్ అన్నారు.అటువంటి సినిమా పాటలను కూడా ఆయన ఆషామాషీగా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

రాయలేదు. అమోఘంగా రాశారు."ఆ పాటలలో వ్యక్తం అయిన భావాలు చాలా వరకు నావి కాకపోవచ్చు.డబ్బిచ్చి రాయించుకునే నిర్మాతలకు వాళ్ళు ఏం రియాలని కోరారో అదే రాసి పెట్టాను. అది నా వృత్తి ధర్మం." అని సమాధానం చెప్పుకున్న శ్రీశ్రీ మాటల్లో నిజాయితీని గుర్తించవచ్చు. సినీ గీతాలు ద్వారా సామాజిక చైతన్యాన్ని చూపించారు.

'వెలుగు నీడలు' చిత్రం లో ----
పాడవోయి భారతీయుడా!
ఆడిపాడవోయి విజయగీతికా!
.....
.....
స్వాతంత్ర్యం వచ్చెనని
సభలే చేసి,సంబర పడగానే
సరిపోదోయి
సాధించినదానికి
సంతృప్తిని పొంది
అదే విజయమనుకుంటే
పొరబాటోయి
...కాంచవోయి ఈ దుస్థితి
ఎదురించవోయి ఈ పరిస్థితి
.....
.....
.....
ప్రతి మనిషీ
మరియొకని దోచుకొనేవాడే !
తన సౌఖ్యం
తన భాగ్యం చూసుకొనే వాడే!
అని రాసినా
భూమి కోసం చిత్రంలో ---
ఎవరో వస్తారని
ఏదో చేస్తారని
ఎదురు చూసి మోసపోకుమా
నిజము తెలిసి నిదురపోకుమా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

అని రాసినా

వెలుగు నీడలు చిత్రంలో ----

ఓ,రంగయో...పూల రంగయో

.....

పొద్ది వాలి పోతున్నదోయీ...

ఇంత మొద్దు నిద్ర నీకెందుకోయీ...

కడుపారగ కూడు లేని

తలదాచగ గూడు లేని

ఈ దీనుల జీవితాలు

మారుటెన్నడో....

.....

అవినీతి బంధుప్రీతి

చీకటి బజారు

పదవీ వ్యామోహాలు

కులమత భేదాలు

భాషాద్వేషాలు చెలరేగె నేడు

అని రాసినా

ఆయనకున్నది ప్రజా సంక్షేమ దృష్టి మాత్రమే

అల్లూరి సీతారామరాజు సినిమాలో

తెలుగు వీర లేవరా

దీక్ష బూని సాగరా

దేశమాత స్వేచ్ఛ కోరి

తిరుగుబాటు చేయరా

అని రాసి తెలుగు ప్రజలను చైతన్య పరుస్తారు.

ఆరాధన లో

నా హృదయంలో నిదురించే చెలీ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

కలలోనే కవ్వించే సఖీ

.....

డా.చక్రవర్తి లో
మనసున మనసై
బ్రతుకున బ్రతుకై
తోడొకరుండిన
అదే భాగ్యమూ...
అదే స్వర్గమూ....
అని ప్రేమగీతాలు రాసినా...ఆ ప్రేయసి
సమసమాజమే...అని విమర్శకుల భావన

దేవుడు చేసిన మనుషులు చిత్రం లో
దేవుడు చేసిన మనుషుల్లారా
మనుషులు చేసిన దేవుళ్లారా
వినండి మనుషుల గోల
కనండి దేవుడి లీల
అని రాసి మానవుల చేతిలో రూపు దిద్దుకున్న దేవుని భోగం....దేవుడు చేసిన మనుషుల దీనస్థితి చూడమంటున్నాడు శ్రీశ్రీ.రెండు వాక్యాల్లో లోకరీతిని ప్రతిఫలింప చేసారు.

ఆ పాటలోనే
పేదల నెత్తురు తాల్చిన రూపం
బలిసిన జలగలు దాచిన పాపం
మానవులను పీడించే డబ్బు!
దేవతలను ఆడించే డబ్బు!

తెలుపో నలుపో జానేదో
ఆ తేడాలిక్కడ లేనే లేవ్
.....
.....
నిన్న మరల రాదూ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

నేడే నిజం..

నేడే నిజం...

అని.....కొన్ని చోట్ల మాత్రమే కనిపించే డబ్బు ప్రవాహాన్ని, విందు వినోదాలను తన శైలిలో ప్రస్తావిస్తారు.

వాగ్దానం చిత్రం లో -

శ్రీ నగజా తనయం....హరికథ ద్వారా

శాంతి నివాసం చిత్రం లో

శ్రీ రఘురాం

జయ రఘురాం

సీతా మనోభిరాం

అనే పాటలోనూ రామాయణ గాథను అద్భుతంగా పలికించారు.

భగవంతుడు ఉన్నాడన్నా...శ్రీశ్రీ కే చెల్లింది.భగవంతుడు ఉన్నాడా? అన్నా శ్రీశ్రీ కే చెల్లింది.

ఆకలి రాజ్యం సినిమా కోసం ఆయన రాసిన పాట----

ఓ మహాత్మా!

ఓ మహర్షి!

ఏది చీకటి

ఏది వెలుతురు

ఏది జీవితమేది మృత్యువు

ఏది పుణ్యం

ఏది పాపం

ఏది నరకం

ఏది నాకం

ఏది సత్యం

ఏది అసత్యం

ఏది ఏకం

ఏది అనేకం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

ఏది కారణమేది కార్యం

ఓ మహాత్మా!
ఓ మహర్షి!
ఏది తెలుపు
ఏది నలుపు
ఏది గానం
ఏది మౌనం

ఏది నాది
ఏది నీది
ఏదినీతి
ఏదినేతి

నిన్న స్వప్నం --
నేటి సత్యం --
నేటి ఖేదం---

రేపు రాగం--
ఒకే కాంతి--
ఒకే శాంతి --
ఓ మహర్షి!
ఓ మహాత్మా!

అనేగీతం
జీవితం,సమాజం,వేదాంతం పరిపూర్ణంగా మనకు అవగాహన కలిగిస్తుంది

శ్రీ శ్రీ రాసిన ఆఖరి పాట నేటి భారతం చిత్రం కోసం రాసినది.చివరి రోజుల్లో మంచం మీద ఉండి రాసిన గీతంలో కూడా సామాజిక స్పృహను అందించారు.మనదేశాన్ని ప్రతిబింబింప జేసారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

భారతమాతను నేను
బందీనై పడి ఉన్నాను
శరీరమంతా కారాగారం
కన్నీళ్లే నాకలంకారం
ఉరితాడే నా మెడలో హారం
కన్నీరే నా జీవనాధారం
అని భారతదేశ పరిస్థితిని, స్త్రీల దైన్యస్థితిని ఆయన తెలిపారు.
ఎంచుకున్న ప్రక్రియ ఏదైనా అందులో జీవం మాత్రం 'జనం'.

నవల, నాటకం, కథ, వ్యాసం,కవిత,పాట - ఏదైనా తన ముద్ర లేకుండా లేదు.రేడియో, దూరదర్శన్ ప్రసంగాలు ఇవన్నీ శ్రీశ్రీ ని తెలుగు సాహిత్యంలో చాలా ప్రత్యేకంగా నిలబెడతాయి.
'బ్రతికి ,చచ్చియు
ప్రజల కెవ్వడు
బ్రీతి గూర్చునో
వాడె ధన్యుడు - గురజాడ వాక్యాలు గుర్తు చేసుకుంటూ,తాను వచ్చిన పని చూసుకొని శ్రీశ్రీ వెళ్లిపోయారు.మన సాధించవలసిన సమసమాజం ఇంకా మిగిలే ఉంది.ఆయనకు రేపటి మీద విపరీతమైన ఆశ.ఆ ఆశతోనే ఆ ఆశయం తోనే
పదండి ముందుకు
పదండి త్రోసుకు
పదండి పోదాం
పైపైకి

శ్రీశ్రీ కవిత్వం ఒక పద్మవ్యూహం
వారి రచనపై వ్యాసం ఒక తీరని దాహం
శ్రీ శ్రీ కాళిదాసుకు మిరియాల రామకృష్ణ మల్లినాథ సూరి కాదు,వేల కొలది మల్లినాథులున్నారని తెలుస్తుంది.

ఉపయుక్త గ్రంథ సూచి:

1.కె.వి.ఆర్.జగన్నాథ చక్రాలు (కూర్పు) శ్రీశ్రీ గురించి విమర్శా వ్యాసాలు.2014.శ్రీశ్రీ సాహిత్య నిధి-విజయవాడ.
2.నాగభూషణం.పి.(సంపా)రంజని.1983.ఏ.జి.ఆఫీసు తెలుగు సాహితీ సంస్థ- హైదరాబాద్.
3.నాగమల్లీశ్వర రావు,సమ్మెట.వరద కాలం (సంపా.)1990.విశాలా గ్రంథశాల.నవోదయ పబ్లిషర్స్- హైదరాబాద్.
4.ప్రసాద్,చలసాని.(కూర్పు) శ్రీశ్రీ- అనంతం.1986.నవయుగ బుక్ హౌస్ - హైదరాబాద్.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:1(1), January: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd February 2023
Publication Date:10th March 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/01.01.20.1.23.13
www.ijmer.in

5.నిఖిలేశ్వర్.కవిత్వ శోధన (సాహిత్య విమర్శ)2013.ఎమెస్కో బుక్స్- హైదరాబాద్.

6.నిఖిలేశ్వర్.ఆవహించిన అక్షరం.2013.విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ -హైదరాబాద్.

7.నిఖిలేశ్వర్.సాహిత్య సంగమం.2023 ఎమెస్కో- హైదరాబాద్.

8.రామకృష్ణ,మిరియాల.శ్రీశ్రీ కవిత్వం:వస్తువు-సంవిధానం(1926-1947)1980.దుర్గాప్రెస్ - కాకినాడ.

9.వరద రాజేశ్వరరావు, అబ్బూరి.కవన కుతూహలం.1989.విశాలా గ్రంథ శాల - నవోదయ పబ్లిషర్స్ -హైదరాబాద్.

_____